జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 13 ఫిబ్రవరి 2026 పేజీలు : 14

2 లో..



కదం తొక్కిన కార్మిక లోకం

# పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్



నల్గొండ ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):

ఏలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ అన్నారు. గురువారం సాయంత్రం అయన ఆర్జాలబావి స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాంలో ఏర్పాటు చేసిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు జి. రమేష్ తో కలిసి కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు.

అనంతరం ఆర్ ఓ, ఏ ఆర్ ఓ, కౌంటింగ్ సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. కౌంటింగ్ రోజున సిబ్బంది అందరూ ఉదయం 6 గంటలకు కౌంటింగ్ కేంద్రంలో రిపోర్ట్ చేయాలని, కౌంటింగ్ కేంద్రంలోకి ఆర్వో, హాల్ ఇంచార్జ్ తప్ప ఎవరి మొబైల్ ఫోన్ అనుమతి ఉండదని తెలిపారు. కౌంటింగ్ సిబ్బంది బ్యాలెట్

...మిగతా 2లో

6 లో..



## మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నల్గొండ జిల్లాలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు, ఇతర మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ తెలిపారు.

10 లో..

## మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు పూర్తి: జిల్లా కలెక్టర్



2 లో..



## నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం
మాక్ కౌంటింగ్ రిహార్సల్ తో సిబ్బంది కి శిక్షణ
ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీసహ కలెక్టర్

# కదం తొక్కిన కార్మిక లోకం

### కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి- వ్యవసాయ రైతు వ్యతిరేక విధానాలు నశించాలి

### -సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

**నార్కట్ పల్లి, ఫిబ్రవరి 12 ( ప్రజా జ్యోతి )**

:దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం నార్కెట్ పల్లిలో నర రాఘవ రెడ్డి స్మారక భవనంలో పెద్ద ఎత్తున సభ నిర్వహించి భారీ ప్రదర్శన ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి హాజరై మాట్లాడుతు...కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక,రైతు వ్యతిరేక విధానాలు నశించాలి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని రైతాంగ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని విభజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్, వివోఏ, ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజనం, భవన నిర్మాణ,హమలి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారికి కనీస వేతనం 26000 నిర్ణయించాలని ఆశలకు ఫిక్స్ వేతనం నిర్ణయించి వేతనాలు ఇవ్వాలని సెర్ఫ్ ద్వారా కనీస వేతనం నిర్ణయించి ఇవ్వాలని అన్నారు, గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భావన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పరిరక్షించాలని, పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు, కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం ప్రతి కార్మికులకు కల్పించాలని కార్మిక హక్కుల రక్షణ కోసం ప్రతి ఒక్క కార్మికులు పోరాటంలో పాల్గొనాలని



పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, మండల కన్వీనర్ అరుణ జ్యోతి, బొల్లెద్దు సైదులు,వివిధ సంఘాల నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, కుమ్మరి శంకర్,దండు రవి ఆమనగంటి ఐలయ్య,సోమనబోయిన సైదులు, దండు నాగరాజు, మంద ఎల్లయ్య, చిక్కుల రమేష్, లింగస్వామి,ఇంద్రకంటి ఈశ్వర్,మంద ఎల్లయ్య,మర్రి యాదగిరి, చెరుకు శ్రీకాంత్, వడ్డేపల్లి రవి, కలమ్మ, వసంత, నరేష్,సతీష్,లింగయ్య, వెంకన్న షకీల్,మల్లేష్,శేఖర్,కార్మికులు పాల్గొన్నారు.

# నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

### ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం

### మాక్ కౌంటింగ్ రిహార్సల్ తో సిబ్బంది కి శిక్షణ

### ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ,సబ్ కలెక్టర్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 12,( ప్రజాజ్యోతి ):**



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు -2026 లో భాగంగా నేడు (శుక్రవారం)జరిగే ఓట్ల లెక్కింపు తో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. మిర్యాలగూడ మున్సిపాలిటీ తోపాటు హాలియా,నందికొండ (నాగార్జున సాగర్) మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం వ్యవసాయ మార్కెట్లో ఏర్పాట్లు చేశారు అధికారులు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డులు ఉండగా, రెండు గదులలో ఒక్కోదానిలో 24 టేబుళ్ల చొప్పున ఏర్పాట్లు చేశారు. గురువారం మాస్టర్ ట్రైనర్లు కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు కౌంటింగ్



ప్రక్రియ పై పూర్తి అవగాహన కల్పించేందుకు మాక్ కౌంటింగ్ రిహార్సల్ ప్రక్రియ నిర్వహించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ లను లెక్కింపు చేయాల్సి ఉన్నందున పోస్టల్ బ్యాలెట్ కవర్లను వార్డుల వారీగా వర్గీకరించడం, పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపు, చెక్ మెమోల పరిశీలన పై అవగాహన కల్పించారు. స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ టేబుల్ లకు బ్యాలెట్ బాక్స్ ల తరలింపు, కౌంటింగ్ ప్రారంభం అంగీకారాలు వివరణాత్మక కౌంటింగ్ సీట్ల తయారీ, సర్టిఫికెట్ 1 మరియు 2 ల జారీ లపై సిబ్బంది కి సూచనలు ఇవ్వడం జరిగింది.

జిల్లా ఎస్పీ, సబ్ కలెక్టర్ ల పరిశీలన :- అవంతిపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఓట్ల లెక్కింపు కోసం జరుగుతున్న ఏర్పాట్లను గురువారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ లు అడిషనల్ ఎస్పీ రమేష్ , డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజులతో కలిసి పరిశీలించారు. బందోబస్తు వివరాలు, కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ టేబుల్ ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి, మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, తహసిల్దార్ పి. శ్రీనివాస్, సిఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

బాక్స్ సీరియల్ నెంబర్ సరిగా ఉన్నది లేనిది పరిశీలించాలని, అలాగే స్టాచుటరి మెటీరియల్, పీజియన్ బాక్స్, ఓట్ల లెక్కింపు తర్వాత బండిల్స్ వేసేందుకు డ్రమ్ములు వంటి అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని తెలిపారు. 13న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు చేపట్టడం జరుగుతుందని, అనంతరం రెగ్యులర్ ఓట్లలెక్కింపు ఉంటుందని, కౌంటింగ్ టేబుల్ వద్ద సిబ్బంది అందరూ అలాగే ఆర్ ఓ లతో సహా నిశ్శబ్దాన్ని పాటించాల్సిన అవసరం ఉందని, 25 బండిళ్ల చొప్పున కట్టలు కట్టిన తర్వాత ఓట్ల లెక్కింపు చేపడతారన్నారు. ఓట్ల లెక్కింపును పూర్తిగా ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని, ముఖ్యంగా చెల్లిన, చెల్లని ఓట్ల విషయంలో ఒకటికి రెండుసార్లు చూసుకొని బాక్స్ లో వేయాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం జారీచేసిన సర్కులర్లు అన్నింటిని మరొకసారి చదువుకోవాలని, మొత్తం ఓట్ల లెక్కింపు చేసేటప్పుడు ఎలాంటి



తప్పులు జరగకుండా చూడాలని, రీకౌంటింగ్ కు ఆస్కారం లేకుండా ఓట్ల లెక్కింపు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. సాధారణ పరిశీలకులు జీ. రమేష్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిసిఓ పత్యా నాయక్,జెడ్ పి సి ఈ ఓ శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకుల ఆధ్వర్యంలో సిబ్బంది రాండమైజేషన్ ను నిర్వహించారు.

# యూరియా ఆన్లైన్ విధానం రద్దు చేయాలని రైతుల ధర్నా



ఆలేరు ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి

యూరియా కోసం ఫోన్ ద్వారా ఆన్లైన్ విధానం ద్వారా బుక్ చేసుకోవడం రద్దు చేయాలని పాత పద్ధతితోనే కొనసాగించాలని కోపరేటివ్ బ్యాంకు ముందు రైతులు ధర్నా నిర్వహించారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కోఆపరేటివ్ బ్యాంకు ముందు రైతులందరూ యూరియా గురించి ఫోన్ ద్వారా బుక్ చేసుకోవాలని ప్రభుత్వం ఈ డిమాండ్ ను తీసుకురావడం జరిగిందని గ్రామాల నుండి వచ్చిన రైతులందరూ ఫోను యాప్ ద్వారా బుక్ చేసుకోవడం ఇది మంచి పద్ధతి కాదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ హాజరై మాట్లాడుతూ పాత పద్ధతిని కొనసాగించాలని బ్యాంకు ముందు రైతులందరూ ధర్నా చేపట్టడం దానికి సిపిఐ పార్టీ సంఘీభావం తెలిపింది అన్నారు. రైతులకు యూరియా ప్రభుత్వం సరఫరా చేస్తున్న సందర్భంగా ఫోన్ యాప్ ద్వారా ఆన్లైన్ బుక్ చేసుకోవడం రైతులందరికీ ఫోన్లు లేకపోవడం రైతులకు అంతంత మాత్రమే చదువులు రావడం వల్ల ఈ యాప్లు ఎలా చేసుకోవాలో అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. పాస్ బుక్కులు బ్యాంకుల్లో ఉన్నాయి పాస్ బుక్ లో నెంబరు చెప్పమని అనగా రైతులు చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని ఈ శిష్టాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే యూరియాని ప్రభుత్వం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు స్వామి, గణేష్ ,ఓదయ, ఐలయ్య, బిక్షపతి, స్వామి జాను తదితరులు పాల్గొన్నారు.

# మహిళను వేధించిన కేసులో ముద్దాయి కి 6 నెలల జైలు శిక్షతో పాటు జరిమానా

తుంగతుర్తి, ఫిబ్రవరి 12,(ప్రజా జ్యోతి):

మహిళను వేధించిన కేసులో ఒక వ్యక్తికి 6నెలల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2 వేల రూపాయల జరిమానా విధిస్తూ తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎండి గౌస్ పాషా గురువారం తీర్పునిచ్చారు. మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన ఒక మహిళను 2017 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన దయ్యాల లింగయ్య వెంటపడి అడ్డగించి వేధించి తన కోరిక తీర్చమని చెయ్యి పట్టి లాగగా సదర్ మహిళా కేకలు వేయడంతో అతను అక్కడి నుంచి పారిపోయాడని తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో నాడు కేసు పెట్టగా అప్పటి ఎస్సై యదేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి చార్జి సీటు దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె లక్ష్మణ్ నాయక్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వాదించగా తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎండి గౌస్ పాషా వాదనలు విని ముద్దాయి కి 6 నెలల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించడం జరిగింది. ఇట్టి కేసులో కోర్టు కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్ ను అధికారులు అభినందించారు.

# పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాపాడుకుందాం..

## సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ

నాంపల్లి, ఫిబ్రవరి,12(ప్రజా జ్యోతి):

దేశ ప్రజల రెక్కల కష్టంతో పోగుబడ్డ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు దోచి పెడుతున్న బిజెపి ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించడం కోసం కార్మిక వర్గం ప్రజలు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.గురువారం నాంపల్లి మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా భారీ నిరసన ర్యాలీ, రాస్తారోకో అనంతరం సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 78 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో పోగుపడ్డ ప్రజా సంపదను కొద్దిమంది కార్పొరేటు పెట్టుబడిదారులకు దోచిపెట్టడం కోసమే పోరాడు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చారని విమర్శించారు. వందేళ్ళ క్రితం ఏ హక్కులు లేని నాడే సాధించుకున్న కార్మిక వర్గం ఉన్న హక్కుల్ని తీసేస్తే బీజేపీ ప్రభుత్వానికి శంకర్ గిరి మాన్యాలు తప్పవని హెచ్చరించారు.11 ఏళ్ల బిజెపి పాలనలో కార్మిక వర్గం మే కాదు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలందరి మీద వారి సంక్షేమం మీద తీవ్రమైన దాడి బిజెపి చేస్తుందని ఈ విధానాలపై తిరగబడాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజి రాంజీ పేరుతో వ్యవసాయ కార్మికుల పొట్టలు కొట్టే విధంగా ఒక స్కీమ్ తెచ్చారని విమర్శించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ విధానాలు మార్చుకోకపోతే మరిన్ని సుదీర్ఘకాల సమ్మెలు సమరశీల పోరాటాలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు రామవత్ కవిత భవానిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవెల్లి యాదయ్య పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు పిల్లి మోహన్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు అబ్బన బోయిన వెంకటయ్య, రేవెల్లి శివ బుడిగ యాదగిరి కొమ్ము కొండలు నల్లగంటి కృష్ణయ్య బచ్చనబోయిన లక్ష్మయ్య, బుషిపాక వెంకటయ్య,, గంటేల రవి, గాదెపాక మరియమ్మ,, తదితరులు పాల్గొన్నారు.



# దేశ సంపద పెట్టుబడి దారులపాలు చేస్తున్న మోదీ

## సార్వత్రిక సమ్మె లో మాజీ ఎమ్మెల్యే జూలకంటి

మిర్యాలగూడ,ఫిబ్రవరి 12,( ప్రజాజ్యోతి ):

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం దేశ సంపదను పెట్టుబడిదారులైన అధాని,అంబానీల పాలు చేస్తున్నట్లు సిఐటియు జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం సార్వత్రిక సమ్మెలో భాగంగా పట్టణం లోని స్థానిక రైల్వే,ఎల్ఐసి, బ్యాంక్, సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. దీంతో లావాదేవీలు పూర్తిగా స్తంభించిపో యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాలకు మోడీ ప్రభుత్వం చట్టాలు అమలు చేస్తుందని, ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక విధానమని దీన్ని వెనక్కి తిప్పి కొట్టాలని ఆయన కోరారు. అదేవిధంగా కార్మికులను తొలగించే హక్కును కూడా యజమాన్యాలకి కట్టబెట్టారని ఇది దుర్మార్గమైన చర్యని అన్నారు.పోరాటాలతో కార్మికుల హక్కులు సాధించుకోవాలని ఆయన కోరారు. రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ నల్ల చట్టాలను పెట్టుబడి దారులకు అనుకూలంగా తయారు చేస్తున్నారని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో రాంజీ పేరుతో కొత్త చట్టాన్ని తీసుకొస్తున్నారని ఇది సహించరానిది అని అన్నారు. సంపదకు మూలమైన 80 శాతం గా ఉన్న కార్మికులు, రైతుల పొట్టగొట్టే వి దానాలను కేంద్ర ప్రభుత్వం ఆవలంబి స్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, రామ్మూర్తి,లక్ష్మీనారాయణ,రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, మంగారెడ్డి,రైల్వే హమాలి సంఘం నాయకులు రెడ్యానాయక్,బధ్య నాయక్, ఎల్ఐసి నాయకులు బాలస్వామి రవీందర్ పాల్గొన్నారు.



# కేంద్రం తీసుకొచ్చిన 4 కార్మిక చట్టాలను రద్దు చేయాలి

**ఉద్యోగ భద్రత లేని లేబర్ కోడులను ఉపసంహరించాలి**

**కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమ్మె**

**సమ్మెకు గ్రామపంచాయతీ సిబ్బంది, సిపిఐ, సిఐటియు, అంగన్వాడి, వివిధ కార్మిక సంఘాల మద్దతు**







**గుండాల, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త కార్మిక చట్టాలు, భారత్--అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా రైతు, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గుండాల మండల కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలకు చెందిన నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్థానిక బస్టాండ్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు దీర్ఘకాలంగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం అన్యాయమని, వాటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను క్రమబద్ధీకరించి, వారికి పూర్తి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న 45 కోట్ల మంది కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సామాజిక భద్రతా పథకాలు అందిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్ల అమలుతో సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన కార్మికులు మరియు వారి కుటుంబాల జీవనోపాధి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆరోపించారు. కేంద్ర--రాష్ట్ర ఉమ్మడి జాబితాలో ఉన్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తన ఆధీనంలోకి తీసుకుని మార్పులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు, గ్రామపంచాయతీ కార్మికులు ఇటుకల పరుశరాములు, ఎల్లయ్య, అన్నెపర్తి గిరి, యాదమ్మ, ఇందిర, వెంకటేశం, రాజు, ఆశా వర్కర్ సిబ్బంది సుజాత, శోభ, కళమ్మ, నజ్మా, భాగ్య, నవనీత, ఐలమ్మ, రేణుక, యాదలక్ష్మి, రామా, కళమ్మ, సుమలత, కవిత, అరుణ, జయలక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కి వినతి

**నాంపల్లి,ఫిబ్రవరి,12(ప్రజాజ్యోతి):**

దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం ఎఐటియుసి అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా మండల రెవెన్యూ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ గూగులోతు దేవాసింగ్ కి వినతి పత్రం అందజేశారు, ఏఐటియుసి అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎడమ సుమతమ్మ, బిఆర్టియు, నాయకులు బాసిపాక రామన్నలు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకొని మార్చివేసింది. ఇది రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బతీసే రాజ్యాంగ వ్యతిరేక చర్య అన్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ, సిఫారసులను పూచిక పుల్లలా తీసిపారేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి




సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26వేలు, ఆయాలకు రూ.18వేలు ఇవ్వాలని, రిటైర్ మెంట్ బెనిఫిట్స్ మరియు హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్ ఆయాలను పర్మినెంట్ చేయాలన్నారు. లేబర్ కోడ్స్ రద్దయ్యే వరకు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అంగన్వాడి యూనియన్ జిల్లా కౌన్సిల్ మెంబెర్ శాంత కుమారి, మండల కార్యదర్శి యాదమ్మ, బి ఆర్ టి యు, నాయకులు సభావట్ సర్దార్ , కొత్తగోల్ల కొండల్ , నాగేంద్రబాబు ,స్వరాజ్యం, స్వర్ణ స్వప్న, కవిత మండలంలోని టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

## ఎంపీపీ ఎస్ అనంతారం పాఠశాలను సందర్శించిన ఎంఈఓ అగ్గి రాములు

**గుండాల, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని ఎంపీపీ ఎస్ అనంతారం పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) అగ్గి రాములు ఈరోజు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న బోధన విధానాన్ని పరిశీలించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులతో చర్చించారు. పాఠశాలలో ఉపాధ్యాయురాలు పి. రజిని కుమారి ఇతర ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు పాఠాలను బోధిస్తూ ఉండగా ఎంఈఓ పరిశీలించారు. బోధనలో నాణ్యతను పెంచాలని, విద్యార్థుల అభ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ఎంఈఓ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ లింగయ్య భోజన ఏర్పాట్లను పరిశీలించి, విద్యార్థులకు సరైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు, సుధాకర్, పాల్గొన్నారు.



# కత్రం భాస్కర్ రెడ్డి మృతి బాధాకరం

**ఆదర్శప్రాయుడు**

**కత్రం భాస్కర్ రెడ్డి**

**కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు**



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):**

కోదాడ పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యుడు కత్రం భాస్కర్ రెడ్డి మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయన సంతాప సభలో క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాయం పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబు, క్లబ్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధిలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, నిబద్ధతతో సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేనేపల్లి సత్యనారాయణ, ఓరుగంటి రవి, కారుమంచి సత్యనారాయణ, గుండా పునేని వేణుగోపాలరావు, రావెళ్ల సీతారామయ్య, వేనేపల్లి శ్రీనివాసరావు, మాదాల వెంకటేశ్వరరావు, చింతలపాటి శ్రీనివాసరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ తో భేటీ అయిన రాష్ట్ర నాయకులు చింతల వెంకటేష్వర్ రెడ్డి

## ఖచ్చితంగా రాష్ట్రం లో బి ఆర్ ఎస్ పార్టీ మెజారిటీ స్థానాలు దక్కించుకుంటుందని జ్యోత్సం చెప్పిన కేటీఆర్

**భువనగిరి,12(ప్రజాజ్యోతి)**

మాజీ,మంత్రి జగదీష్వర్ రెడ్డి తో తో కలిసి,దాదాపు రెండు గంటల,పాటు మాజీ మంత్రి బి,ఆర్,ఎస్,వర్కింగ్ ప్రెసిడెంట్



కేటీఆర్ తో నిన్న జరిగిన మున్సిపాలిటీ,ఎన్నికల గెలుపు, ఓటములపై నంది నగర్ లోని కేటీఆర్ నివాసం లో కలిసి,భేటీ అయి దాదాపు రెండు గంటలు సుధీర్గ చర్చలు భువనగిరి,మరియు చౌటుప్పల్,పోచంపల్లి మున్సిపాలిటీ ఎన్నికల కొ ఆర్డినేటర్,బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర,నాయకులు చింతల వెంకటేష్వర్,రెడ్డిఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతు మళ్ళీ తెలంగాణ లో మెజారిటీ స్థానాలు,బి ఆర్ ఎస్ పార్టీ దక్కించు కుంటుందని జ్యోత్స్యం చెప్పారు.అదే విధంగా రాబోయే ది బి ఆర్ ఎస్ ప్రభుత్వమే నని కుండ బద్దలు కొట్టారు. ప్రజలంతా కాంగ్రెస్,పార్టీ తో విసిగి పోయారని దానికి నిదర్శనం గ్రామ పంచాయతీఎన్నికలేనని అన్నారు.అలాగే చింతల మాట్లాడుతు పోచంపల్లి భువనగిరి చౌటుప్పల్ మున్సిపాలిటీ లో అధిక, కెసిఆర్,నాయకత్వం లో కేటీఆర్ దిశా నిర్దేశం లో అధిక శాతం,బి,ఆర్,ఎస్,పార్టీ కౌన్సిలర్లు విజయం సాధించబో తున్నారని ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## గ్రామ సేవకుడి కుటుంబానికి 20వేలు ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్ నీమా నాయక్


**పాలకవీడు, ఫిబ్రవరి 12(ప్రజా జ్యోతి):**

పాలకవీడు మండల పరిధిలోని శూన్య పహాడ్ గ్రామంలో గ్రామ పంచాయితీ ఏర్పడ్డ దగ్గర నుండి గ్రామ మస్కూర్ గా, గ్రామ పంచాయితీ సిబ్బందిగా సుమారు 6 గురు సర్పంచ్ ల వద్ద, మిడతపల్లి సైదులు సేవలు అందించడం జరిగింది.ఆనారోగ్యం తో మరణించారు. వారి యొక్క పెద్దకర్మ ఖర్చులు నిమిత్తం ప్రస్తుత గ్రామ సర్పంచ్ నీమా నాయక్ గ్రామ పంచాయితీ తరుపున పదివేల రూపాయలు, వ్యక్తిగతంగా పది వేళారూపాయలు మొత్తం ఇరవై వేల రూపాయలు సైదులు భార్య కు ఇవ్వడం జరిగింది. మాజీ సర్పంచ్ బీక్యా ఐదువేల రూపాయలు, గ్రామ కార్యదర్శి ఐదువేల రూపాయలు సహాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.




# 69వ రాష్ట్రస్థాయి అండర్--17 క్రికెట్ పోటీలకు షేక్ అర్హాన్ ఎంపిక

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి):**





కోదాడస్కూల్ గేమ్ ఫెడరేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 13 నుండి 16 వరకు జడ్చర్ల వేదికగా నిర్వహించబడుతున్న 69వ రాష్ట్రస్థాయి అండర్--17 క్రికెట్ పోటీలలో పాల్గొనే ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టుకు కోదాడ క్రికెట్ అకాడమీ కి చెందిన





ప్రతిభావంతుడైన క్రీడాకారుడు షేక్ అర్హాన్ ఎంపికైనట్లు కోచ్ సిద్ధిఖ్ తెలిపారు. అర్హాన్ తన క్రమశిక్షణ, పట్టుదల, కఠిన సాధనతో ఈ స్థాయికి చేరుకున్నాడు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం రెండు సెషన్లలో నియమిత ప్రాక్టీస్ చేస్తూ తన ఆటను మెరుగుపరుచుకుంటున్నాడు. ముఖ్యంగా ఫాస్ట్ బౌలింగ్‌లో ప్రత్యేక నైపుణ్యం సాధించేందుకు రన్–అప్ కంట్రోల్, లైన్ అండ్ లెంగ్త్, యార్కర్లు, బౌన్సర్లు వంటి బౌలింగ్ మెళుకువలను సాధన చేస్తున్నాడు. అదనంగా ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ స్ప్రింట్స్, స్టామినా ట్రైనింగ్, జిమ్ వర్కౌట్స్, ఫీల్డింగ్ డ్రిల్స్ వంటి వ్యాయామాలతో శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకున్నాడు. మ్యాచ్ పరిస్థితులను ఎదుర్కొనే మానసిక ధైర్యం ఆత్మవిశ్వాసం కూడా అలవర్చుకున్నాడు. ఈ విజయానికి అకాడమీ కోచ్ షేక్ అబూబకర్ సిద్దిఖ్ శిక్షణ, మార్గదర్శనం, నిరంతర ప్రోత్సాహం ప్రధాన కారణమని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రస్థాయిలో అర్హాన్ ఉత్తమ ప్రదర్శన చేసి జిల్లా, అకాడమీకి మంచి పేరు తీసుకురావాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు. తల్లిదండ్రులు అతనిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కోదాడ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, మండల విద్యాశాఖ అధికారి మొహమ్మద్ సలీం షరీఫ్,
కోదాడ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు ఖాజా మియా, తుమ్మల సురేష్, మీరా, డాక్టర్స్ క్రికెట్ జట్టు కోదాడ రాయల్స్ క్రీడాకారులు డాక్టర్ నందకిషోర్, డాక్టర్ చైతన్య, డాక్టర్ దిలీప్, డాక్టర్ నరసింహారెడ్డి, డాక్టర్ కార్తీక్, డాక్టర్ వినయ్, డాక్టర్ విజయ్, డాక్టర్ కలాం, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ సాంబ, డాక్టర్ వెంకటేష్, అసోసియేషన్ సభ్యులు నాయిని నాగేశ్వరరావు, జబ్బార్, శ్రీకాంత్, బాలరాజు, బుల్లయ్య, శ్రీను తదితరులు హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు.

# ఘనంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఆలేరు ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆలేరు పట్టణంలో, కొల్లూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బీర్ల శంకర్,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, కొల్లూరు సర్పంచ్ సుధారాణి శ్రీపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, చీర శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, బీజాన భాస్కర్, మార్కు ,సంపత్, అంజి, బిక్షపతి, జియ లాక్, మల్లేష్, బిక్షపతి, కర్ణాకర్, మస్తాన్, బాలమని, అనిత, మరియమ్మ ,సరిత, సునీత, తదితరులు పాల్గొన్నారు



# క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం

**మఠంపల్లి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)**

మఠంపల్లి మండల పరిధిలో యాతవాకిళ్ల గ్రామంలో గురువారం క్షయవ్యాధి నిర్ధారణ శిబిరాన్ని మెడికల్ ఆఫీసర్ డా.అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.క్షయ రహిత సమాజం కోసం కృషి చేయాలని డాక్టర్ అనిల్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుక్కల కరుణ నాగరాజు,పంచాయితీ కార్యదర్శి నరేష్,ఉప సర్పంచ్ బొమ్మకంటి బాలనాగయ్య, హెచ్ఈఓ ప్రభాకర్,యం.ఎల్.హెచ్ పి.డాక్టర్ కళ్యాణి,ల్యాబ్ టెక్నీషియన్ రమేష్,ఏఎన్ఎంలు చంద్రకళ,రజిని మరియు ఆశా కార్యకర్తలు వినోద,రజిత, రజిని,సరోజ,సావిత్రి,విజయ,సునీత పాల్గొన్నారు.



# కార్మిక లోకాన్ని కార్పొరేట్లకు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా నాయకులు మోరీగాడి రమేష్

**ఆలేరు ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి**

ఆలేరులో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఆలేరు పట్టణంలో కార్మిక సంఘాలతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు మోరిగాడి రమేష్ మాట్లాడుతూ దేశంలోని నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం దేశ కార్మిక వర్గాన్ని కార్పొరేట్ శక్తులకు బానిసలుగా మార్చే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను బిజెపి నాయకత్వంలోని మనువాద ప్రభుత్వం తీసుకువచ్చిందని దీనివల్ల కార్మికులు తమ వేతనాల కోసం హక్కుల కోసం సమ్మె చేసే హక్కును ప్రభుత్వము లాక్కుంటుందని తద్వారా కార్మికులు కార్పొరేట్ కంపెనీలకు బానిసలుగా మార్చే విధంగా చూస్తుందని అన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు కర్షకులు ఎస్సీ ఎస్టీ, బీసీ బహుజన వర్గాలపై మనువాద సిద్ధాంతాలను రుద్దుతుందని ఆయన అన్నారు ఈరోజు దేశవ్యాప్తంగా కార్మికులు కర్షకులు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబడి పోరాటం సాగిస్తున్నారని ఈ పోరాటాన్ని చూసైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే భవిష్యత్తులో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన ఈ సందర్భంగా అన్నారు కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడం వలన దేశంలోని నలభై కోట్ల మంది అసంఘటితరంగా కార్మికులు వారి కుటుంబాలు చితికి పోయేలా చట్టాలు ఉన్నాయని 40 కోట్ల మంది ప్రజల శ్రమ కార్పొరేట్ కంపెనీల ఖజానా నిండుతుందని పేద ప్రజల శ్రమ కార్పొరేట్ కంపెనీల పరం అయ్యే వీలుగా ప్రభుత్వం చట్టాలు చేస్తుందని అన్నారు కార్మిక కర్షక పేదల వ్యతిరేక చట్టాలు చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం లేబర్ కోర్టులను రద్దు






చేసేంతవరకు కార్మిక వర్గం పోరాటం నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు సీఐటీయూ మండల కన్వీనర్ సంఘీ రాజు సిఐటియు నాయకులు వడ్డేమాన్ బాలరాజు గౌతమి ఎక్స్ప్రెస్ కంపెనీ జనరల్ సెక్రెటరీ దూడల శ్రీధర్ కే కిష్టయ్య అయోధ్య బాల్ నరసింహ నంద ఐలయ్య, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బొమ్మ కంటి బాలరాజు, మిషన్ భగీరథ మండల అధ్యక్షుడు గ్యాద పాక యాదగిరి, గ్రామపంచాయతీ కార్మికులు మారుపెల్లి కుమార్ సిహెచ్ మల్లయ్య అంగన్వాడి సంఘం నాయకులు గంగుల రమ, పద్మ ,లక్ష్మి ,మంజుల, అనురాధ, పుష్పలత ఆశా వర్కర్లు గంగుల లలిత, బి రాధిక, ఎన్ పావని, ఎం నీలవేణి, ఆర్ కల్పన, తాండ్ర సుగుణ, ఎం ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆలేరు సమ్మెలో పాల్గొన్న కార్మికులు,రైతు.కూలీలు, సమ్మె విజయవంతం

### కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోకుంటే బీ జే పీ పతనం తప్పదు

### ఆర్.జనార్ధన్,ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు

**ఆలేరు ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి**

కార్మిక వర్గాన్ని యాజమాన్యాల ముందు కట్టు బానిసలుగా చేసే నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోకుంటే బీ జే పీ పతనం తప్పదని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్ బీ జే పీ మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మోదీ బీ జే పీ ప్రభుత్వం అనుసరిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదం కు అనుకూలంగా,దేశ ప్రజలను,రైతులను దివాలా తీయించే వాణిజ్య ఒప్పందం,ప్రజా, కార్మిక,రైతు వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల అమలును ఉపసంహరించుకోవాలని,విత్తన, విద్యుత్ సవరణ, వి బి జీ రామ్ జీ బిల్లులను తక్షణమే రద్దు చేయాలని బీ జే పీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఐ ఎఫ్ టి యు, ఏ ఐ టి యు సీ, ఎస్ కే ఎం ల ఆధ్వర్యంలో ఆలేరు లో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయడం జరిగింది.ఆలేరు సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయం నుండి, మంతపురి చౌరస్తా, రైల్వే స్టేషన్,బస్టాండ్ మీదుగా పెద్దవాగు,వ్యవసాయ మార్కెట్ వరకు పెద్ద ఎత్తున బైక్ లతో ర్యాలీ నిర్వహించి,అంబేద్కర్ విగ్రహం ముందు సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ,పోరాట చరిత్ర,త్యాగాల ఘన చరిత్ర కలిగిన కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను హరించివేయాలని చూస్తే బీ జే పీ ప్రజల నుండి తీవ్ర ప్రఘటనను చవిచూడాల్సి వస్తుందని అన్నారు.ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల భిక్షపతి,తెలంగాణ రైతు.కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య లు మాట్లాడుతూ,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడంలో భాగమే మోడీ తీసుకువచ్చిన వి.బి. జీ రామ్ జీ చట్టమని తేల్చి చెప్పారు.దేశ వ్యాప్తంగా లక్షలాది మంది గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పథకం పై ఆధారపడి జీవిస్తుంటే,వారికి పనిలేకుండా చేసి వారిని తిరిగి వలసలకు,ఆత్మహత్యలకు పాల్పడడానికి బీ జే పీ ప్రభుత్వం పూనుకుంటుందని ఆరోపించారు.

ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఏ ఐ టి యు సీ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ లు మాట్లాడుతూ, ప్రజలు,రైతులు,కార్మికుల కనీస స్వేచ్చను,హక్కులను, సౌకర్యాలను హరించివేయాలని చూస్తే విరోచితంగా ప్రజలు బీ జే పీ విధానాలపై తిరగబడక తప్పదని స్పష్టం చేశారు.సభకు ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు, ఏ ఐ టి యు సీ, ఏ ఐ కే ఎం ఎస్,రైతు.కూలీ సంఘం ల నుండి ఇక్కిరి సహదేవ్,మామిడాల బాల మల్లేష్,కళ్లేపు చంద్రయ్య, తమ్మడి అంజయ్య, తమ్మడి రమేష్, యెలగందుల సిద్దులు,ఆర్.ఉదయ్,గొట్టిపాముల శ్రీనివాస్ రాజు, గుజ్జ పాండు,నమిలే అంజి బాబు,మాటూరు జానమ్మ, పల్లె శ్రీను,దార ఓదయ్య, గిరబోయిన స్వామి, గిరబోయిన గణేష్, కొరుటూరి శ్రీను, కుర్రి మార్కండేయ,టీ మాధవి, కొమ్మిడి గోపాల్ రెడ్డి,చింతకింది సత్యనారాయణ, కడకంచి సత్తయ్య, ధార యాదగిరి, ఇరుగదిండ్ల వెంకటేష్, కొమ్మిడి శ్రీకాంత్ రెడ్డి, కల్లెపు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్

**నల్గొండ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నల్గొండ జిల్లాలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు, ఇతర మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ తెలిపారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం లోని ఆర్జాలబావి వద్ద ఉన్న స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ లో ఏర్పాటుచేసిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని, నాగార్జునసాగర్ రోడ్ లో శ్రీ రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్ సమీపంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల లో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేశారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, నల్గొండ ఆర్జాలబావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు, మిర్యాలగూడ అవంతిపురం మార్కెట్ యార్డులో మిర్యాలగూడ, నందికొండ, హాలియా మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు , నల్గొండ సమీపంలో ఉన్న నిడమనూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో దేవరకొండ, చండూరు చిట్యాల మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపడుతున్నట్లు చెప్పారు. మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా ప్రతి వార్డుకు ఒక కౌంటింగ్ టేబుల్ ఉండేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాల్లో బ్యారి కేడింగ్ ఇతర అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఓట్ల లెక్కింపు నిర్వహించే సిబ్బందికి శిక్షణను పూర్తి చేయడం జరిగిందని, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ అసిస్టెంట్, ఇద్దరు సూపర్వైజర్లు ఉంటారని, ఆర్ ఓ లు ఉంటారని, ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కించిన తర్వాత, రెగ్యులర్ ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. ఎక్కువ వార్డులు ఉన్నచోట పోలింగ్ కేంద్రాలను బట్టి రౌండ్స్ లెక్కించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. 13న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి మొబైల్ ఫోన్లను అనుమతించడం జరగదని, ఓట్ల లెక్కింపును ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# రాష్ట్ర క్రీడలకు ఆలేరు విద్యార్థులు ఎంపిక



ఆలేరు ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి సంబంధించిన తొమ్మిదో తరగతి విద్యార్థులు బరి గే భవాని, అంగిరేకుల శ్రీనిక, సాపిని ఇందు, బాలుర విభాగంలో రిత్విక్ చరణ్, రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనారని వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బుధవారం బొమ్మలు రావడం మండలంలో జెడ్పిహెచ్ఎస్ లో క్రీడా మైదానంలో జిల్లాస్థాయి గార్డింగ్ బాద్షాబ్ జూనియర్ బాలికల సెక్షన్ జరిగాయి అందులో ఈ విద్యార్థులు ఎంపికైలారని తెలిపారు. కిట్టి ఎంపికైన విద్యార్థులకు ఈనెల 13 14 15 తేదీల్లో జరుగు రాష్ట్ర క్రీడాలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మంజుల ఉపాధ్యాయ బృందం వారిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పురపోరు పీఠం ఎవరికి దక్కనుంది?




## మోత్కూర్ మున్సిపల్ రాజకీయాల్లో ఉత్కంఠ

మోత్కూర్ ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పురపోరు పీఠం ఎవరికి దక్కనుందన్న అంశం పట్టణంలో రాజకీయ ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఇటీవల ముగిసిన మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో ప్రజలు భారీగా పోలింగ్‌లో పాల్గొనడంతో అన్ని పార్టీల నేతలు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. మొత్తం వార్డుల ఫలితాలు తేలిన తర్వాతే చైర్మన్ పీఠం ఎవరి వశం అవుతుందో స్పష్టత రానుంది.
పట్టణంలో ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, ఇతర పార్టీలు మరియు స్వతంత్ర అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ప్రతి వార్డులోనూ గెలుపు కోసం అభ్యర్థులు చివరి వరకు కసరత్తు చేశారు. ప్రచారంలో ఇచ్చిన హామీలు, స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల వాగ్దానాలు ఓటర్ల తీర్పుపై ప్రభావం చూపనున్నాయి. ముఖ్యంగా మౌలిక వసతులు, తాగునీరు, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల నిర్మాణం, కాలనీల అభివృద్ధి వంటి అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాన్ని ఓటు రూపంలో వ్యక్తం చేశారు. యువత, మహిళలు కూడా చురుకుగా ఓటింగ్‌లో పాల్గొనడం విశేషం. ఇప్పటికే పలు పార్టీల నాయకులు తమకు మెజారిటీ సాధ్యమవుతుందని అంచనా వేస్తుండగా, కొన్ని వార్డుల్లో స్వతంత్రుల పాత్ర కీలకంగా మారే అవకాశం ఉంది. అవసరమైతే మద్దతుల రాజకీయాలు కూడా చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫలితాల ప్రకటనతో పురపాలక పీఠంపై అసలు పోరు స్పష్టమవుతుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మోత్కూర్ పట్టణ భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికల ఫలితాలపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. పురపోరు పీఠం ఎవరి ఖాతాలో చేరుతుందో చూడాలి.

# సాగర్ సందర్శించిన సెంట్రల్ సెక్రటేరియట్ అధికారులు

## శిక్షణలో భాగంగా చారిత్రక కట్టడాల పరిశీలన

## బుద్ధవనంలో ధ్యానం చేసిన అధికారులు





నాగార్జునసాగర్ ఫిబ్రవరి 12 ప్రజా జ్యోతి

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నాగార్జునసాగర్ పర్యాటక కేంద్రాన్ని గురువారం కేంద్ర సెక్రటేరియట్ అధికారులు సందర్శించారు, కేంద్ర సెక్రటేరియట్‌కు సంబంధించి సుమారు 70 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం నాగార్జునసాగర్‌లోని వివిధ పర్యాటక చారిత్రక ప్రాంతాలను సందర్శించింది ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ విజయకుమార్ కేసరి నేతృత్వంలో ఈ పర్యటన కొనసాగింది,ప్రస్తుతం ఈ అధికారుల బృందం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో వారం రోజులుగా ప్రత్యేక శిక్షణ పొందుతోంది,శిక్షణలో భాగంగా రాష్ట్రంలోని భౌగోళిక, చారిత్రక పరిస్థితులపై అవగాహన పెంచుకోవడంలో భాగంగా వీరు నాగార్జునసాగర్‌ను ఎంచుకున్నారు, తొలుత తెలంగాణ టూరిజం శాఖకు చెందిన ప్రత్యేక లాంచీలో అధికారులు నాగార్జునకొండకు చేరుకున్నారు అక్కడ ఉన్న పురావస్తు మ్యూజియాన్ని సందర్శించి,ప్రాచీన బౌద్ధ సంస్కృతికి సంబంధించిన ఆనవాళ్లను,శిల్పకళను ఆసక్తిగా తిలకించారు,అనంతరం నాగార్జునసాగర్ డ్యాం వ్యూ పాయింట్ నుండి డ్యాం నిర్మాణిని పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు,అనంతరం పర్యటనలో భాగంగా బుద్ధవనాన్ని సందర్శించిన అధికారులు అక్కడి శిల్పకళా చూసి తిలకించారు,బుద్ధ చరితవనం,ధ్యానవనం మహాస్తూపం లోపల ఉన్న సమావేశ మందిరంలో బుద్ధవనం యొక్క విశిష్టతను వీక్షించారు,అనంతరం ధ్యాన మందిరంలో కొద్దిసేపు నిశ్శబ్దంగా ధ్యానం చేసి ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు,స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బృంద సభ్యులకు నాగార్జునకొండ ప్రాముఖ్యతను,ఆచార్య నాగార్జునుడి చరిత్రను మరియు నాగార్జునసాగర్ ప్రాజెక్టు వల్ల కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఎస్టీఎం అసిస్టెంట్ డైరెక్టర్ రోషన్ కుమార్,స్థానిక ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి,ప్రోగ్రాం కోఆర్డినేటర్లు వేణు,శ్రీనివాస్ రెడ్డి మరియు పర్యాటక శాఖ సిబ్బంది పాల్గొన్నారు



# గెలిచేది ఎవరు..,?..

## బ్యాలెట్ బాక్స్ ల్లో అభ్యర్థుల భవితవ్యం

- మొత్తం ఓట్లు 11696

- పోలైనవి 10033

- గెలుపు పై ఎవరి ధీమా వారిదే

హాలియా,ఫిబ్రవరి12(ప్రజా జ్యోతి)

హాలియా మున్సిపాలిటీ బరిలో ఉన్న అభ్యర్థుల గెలుపు ఓటములపై చర్చ జరుగుతుంది. నువ్వా ... నేనా అన్న విధముగా జరిగిన ఈ ఎన్నికలలో గెలిచేదేవరూ... ఓడేదెవరూ అంటూ అంచనాలు వేసుకున్నారు.మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులకు గాను ఇప్పటికే 10వ వార్డు ఏకగ్రీవం కాగా 11 వార్డులకు ఎన్నికలు జరిగాయి.11696 ఓటర్లకు గాను 10033 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.
41 మంది అభ్యర్థులు బరిలో ఉండగా వీరి భవితవ్యం నేటి ఓట్ల లెక్కింపు తో తేలనుంది.బ్యాలెట్ పేపర్ పై ఓటేసిన ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చే బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు. కొన్ని వార్డులలో పార్టీ కంటే అభ్యర్థుల వ్యక్తిత్వానికి ప్రాధాన్యతను ఇచ్చి ప్రజలు ఓటేసినట్లు తెలుస్తుంది.ఈ ఎన్నికల్లో ఓటర్ల నాడిని పసిగట్టడంలో విఫలమయ్యారనే చెప్పవచ్చు.ఓటర్లు మాత్రం అభ్యర్థులు నారా చేయకుండా ఇరువైపుల ప్రచార కార్యక్రమంలో పాల్గొనడంతో అభ్యర్థులు సైతం ఓటర్లు ఎటువైపు ఉన్నారనేది అంచనా వేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి.కానీ గెలుపు మాదేనంటూ ఎవరికివారు అంచనాలు వేసుకుంటూ ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

# కోదాడ మున్సిపల్ పీఠంపై ‘జనరల్ మహిళ’ పోరు:

## సామాజిక వర్గాల ఒత్తిడి,క్యాంపు రాజకీయాలకు శ్రీకారం!

## గెలిచిన వెంటనే ఏసీ బస్సుల్లో అభ్యర్థుల తరలింపు..

## మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వ్యూహం

**కోదాడ రూరల్ , ఫిబ్రవరి 12( ప్రజాజ్యోతి)**

కోదాడ మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం నిప్పుకణికలా మారింది. మున్సిపల్ పీఠాన్ని దక్కించుకునేందుకు ప్రధానంగా నాలుగు సామాజిక వర్గాల మధ్య మొదలైన పోరు, ఇప్పుడు ముందెన్నడూ లేని విధంగా ‘క్యాంపు’ రాజకీయాలకు దారితీసింది. తమ సామాజిక వర్గానికే చైర్మన్ పదవి దక్కాలని ఆయా వర్గాల నేతలు పట్టుబడుతుండటం, మరోవైపు ప్రత్యర్థి పార్టీలు గెలిచే అభ్యర్థులను ప్రలోభపెట్టే అవకాశం ఉండటంతో ప్రధాన పార్టీలు అప్రమత్తమయ్యాయి.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సామాజిక సమీకరణాల ఒత్తిడి నుండి అభ్యర్థులను దూరంగా ఉంచడానికి పార్టీ అధిష్టానం భారీ ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం ప్రత్యేకంగా లగ్జరీ ఏసీ బస్సులను సిద్ధం చేశారు. ఫలితాలు వెలువడగానే, గెలిచిన అభ్యర్థులను నేరుగా ఈ బస్సుల్లోకి ఎక్కించి రహస్య ప్రాంతాలకు తరలించేందుకు మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పక్కా ప్రణాళిక సిద్ధం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

### సర్టిఫికేట్ రాగానే బస్సులోకి..

కౌంటింగ్ ప్రక్రియ ముగిసి, గెలుపు సర్టిఫికేట్ చేతికి రాగానే అభ్యర్థులను ఏమాత్రం ఆలస్యం చేయకుండా నేరుగా సిద్ధంగా ఉంచిన ఏసీ బస్సుల్లోకి ఎక్కించనున్నారు. ఇందుకోసం కౌంటింగ్ కేంద్రం వెలుపల పార్టీ ముఖ్య నాయకులు, భారీగా అనుచర వర్గం ఇప్పటికే మోహరించింది. అభ్యర్థులు ఇతర పార్టీల నేతలతో మాట్లాడే అవకాశం లేకుండా అత్యంత గోప్యంగా ఈ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఇప్పటికే హైదరాబాద్ మరియు సమీపంలోని ప్రముఖ రిసార్టులను బుక్ చేసినట్లు సమాచారం. ఈ క్యాంపునకు అభ్యర్థులను తరలించే బాధ్యతను పార్టీ ముఖ్య అనుచరులకు అప్పగించారు. వాహనాల చుట్టూ ప్రైవేట్ సెక్యూరిటీని కూడా ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.ఈ లగ్జరీ బస్సుల ద్వారా అభ్యర్థులను నేరుగా హైదరాబాద్ శివారులోని ఒక ప్రముఖ రిసార్టుకు తరలించనున్నారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరిగే వరకు ఈ క్యాంపు కొనసాగనుంది.

కోదాడ మున్సిపాలిటీ రాజకీయం క్లైమాక్స్‌కు చేరుకుంది. ఓట్ల లెక్కింపు ముగియగానే అధికారం దక్కించుకోవడానికి ప్రధాన పార్టీలు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. అయితే ఈసారి మున్సిపల్ పీఠం ఏ సామాజిక వర్గానికి దక్కుతుందనే అంశంపై నియోజకవర్గంలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ప్రధానంగా నాలుగు బలమైన సామాజిక వర్గాల నేతలు ఈసారి చైర్మన్ పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తుండటం రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది.

రెడ్డి సామాజిక వర్గం: రాజకీయంగా ఎప్పుడూ పైచేయి సాధించే ఈ వర్గం ఈసారి కూడా పీఠం తమకే దక్కాలని పట్టుబడుతోంది. బీసీ సామాజిక వర్గం: జనాభా ప్రాతిపదికన అత్యధిక ఓటర్లు ఉన్న తమకు చైర్మన్ అవకాశం కల్పించాలని బీసీ నేతలు అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు. కమ్మ సామాజిక వర్గం: పట్టణ రాజకీయాలలో కీలక పాత్ర పోషించే ఈ వర్గం నుంచి కూడా బలమైన అభ్యర్థులు రేసులో ఉన్నారు.మైనారిటీ లేదా ఇతర వర్గాలు: రాజకీయ సమీకరణాల్లో కీలకంగా మారిన ఇతర వర్గాలు సైతం తమ ప్రాధాన్యతను చాటుకుంటున్నాయి.కోదాడలో బలమైన ప్రభావం చూపే రెడ్డి, బీసీ, కమ్మ మరియు మైనారిటీ సామాజిక వర్గాలు ఈసారి చైర్మన్ పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాయి. ఏ ఒక్క వర్గానికి ప్రాధాన్యత ఇచ్చినా, ఇతర వర్గాల నుండి అసమ్మతి వ్యక్తమయ్యే ప్రమాదం ఉండటంతో పార్టీ అధినాయకత్వం సందిగ్ధంలో పడింది. ఈ ఒత్తిడి కారణంగా అభ్యర్థులు ఇతర పార్టీల వైపు వెళ్లకుండా ఉండేందుకు, వారిని ఏకతాటిపై ఉంచడం నాయకత్వానికి సవాలుగా మారడంతో, గెలిచిన పార్టీ

అభ్యర్థులకు బస్సులోనే అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు, వారి సెల్ ఫోన్లు కూడా పార్టీ పెద్దల పర్యవేక్షణలో ఉండనున్నట్లు తెలుస్తోంది.

అభ్యర్థుల ఫోన్లు స్విచ్చాఫ్ చేయించి, బయటి వ్యక్తులతో ముఖ్యంగా ఇతర పార్టీల నేతలతో మాట్లాడే అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. జనరల్ మహిళా కోటా కావడంతో పోటీలో ఉన్న మహిళా కౌన్సిలర్ల భర్తలు లేదా వారి కుటుంబ సభ్యులపై కూడా పార్టీ నిఘా పెట్టినట్లు సమాచారం. ఏ చిన్న పొరపాటు జరిగినా పీఠం చేజారిపోతుందన్న భయంతో కాంగ్రెస్ శ్రేణులు అడుగడుగునా జాగ్రత్తలు వహిస్తున్నాయి. ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ కూడా గెలిచిన అభ్యర్థులపై కన్నేసే అవకాశం ఉందన్న నిఘా వర్గాల సమాచారంతో, కాంగ్రెస్ పార్టీ ఈ ‘బస్సు యాత్ర’కు శ్రీకారం చుట్టింది. “కోదాడ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, మా అభ్యర్థులంతా ఐకమత్యంతో ఉన్నారని”




ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా, కోదాడ మున్సిపల్ రాజకీయం ఇప్పుడు వీధుల నుండి లగ్జరీ ఏసీ బస్సుల ద్వారా రిసార్టులకు చేరుతోంది. ఫలితాల అనంతరం సాగే ఈ తరలింపు ప్రక్రియ స్థానికంగా పెను సంచలనంగా మారింది.మొత్తానికి, సామాజిక వర్గాల మధ్య సాగుతున్న ఈ పోరులో చివరికి పీఠం ఎవరిని వరిస్తుందో, లగ్జరీ బస్సుల్లో వెళ్లిన వారిలో చైర్మన్ అయ్యే అదృష్టం ఎవరికి దక్కుతుందో చూడాలి!



# ప్రతి గ్రామంలో 100 మంది కూలీలకు పనులు కల్పించాలి

## నాటిన మొక్కలన్నింటినీ సంరక్షించాలి

## లేబర్ బడ్జెట్ టార్గెట్ పూర్తి చేయాలి

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై శేఖర్ రెడ్డి

నాంపల్లి, ఫిబ్రవరి,12(ప్రజా జ్యోతి): ప్రతి గ్రామంలో 100 మంది కూలీలకు పనులు కల్పించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై శేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయం నందు గురువారం జరిగిన 15వ విడత ఉపాధి సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన పాల్గొన్నారు. ఏప్రిల్ 01, 2024 నుండి మార్చి 31, 2025 వరకు మధ్యకాలంలో 400 రకాల పనులను రూ.4 కోట్ల 8 లక్షల విలువ గల పనులను ఫిబ్రవరి1, 2026 నుండి ఫిబ్రవరి 11, 2026 వరకు జరిగిన పనులను తనిఖీ నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ఉద్దేశించి మాట్లాడారు. మండలంలోని మహమ్మదాపురం గ్రామంలో ఒక రైతు మొక్కలు నాటి తొలగించారు. మళ్లీ తిరిగి మొక్కలను నాటించాలని చెప్పారు. నలుగురు కూలీలకు ఈకేవైసీ లేకపోవడంతో వేతనం జమ కాలేదు. కేతపల్లి, పసునూరు, నేరళ్లపల్లి, నరసింహుల గూడెం, తుమ్మలపల్లి గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్ల రికార్డులు సరిగా నిర్వహించకపోవడంతో ఫిబ్రవరి, 2026 వారి వేతనాలు నిలుపుదల చేయమని ఏపీవోను ఆదేశించారు. కేతేపల్లి, చల్లవాని కుంట, తుంగపాడు, తుమ్మలపల్లి పంచాయతీ కార్యదర్శులు నిర్వహించవలసిన రికార్డులు అసంపూర్తిగా ఉండడంతో పంచాయతీ కార్యదర్శులకు 1000 రూపాయలు జరిమానా విధించారు. అలాగే పని కోరే ప్రతి కూలికి ఉపాధి పనులు కల్పించాలి. పని కొరకు




దరఖాస్తులు తీసుకొని పనులు కల్పించాలి. పనిచేసిన వారందరికీ ఈ కేవైసీ చేసి చెల్లింపులు చేయాలి. వారి జాబ్ కార్డులను అడిషన్ చేయాలి. మస్టర్ లో కొట్టివేతలు ఉండకుండా చూసుకోవాలి. ఒకరి బదులు ఒకరిని పనికి రానివ్వద్దు. నాటిన మొక్కలన్నింటినీ సంరక్షించాలి. ప్రతి గ్రామంలో లేబర్ బడ్జెట్ 100% పూర్తి చేయాలి. ఉపాధి హామీ పనులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్మెన్ మహమ్మద్ గౌరీ, విజిలెన్స్ అధికారి వేణుగోపాలరావు, ఏపీవో గుంటుక వెంకటేశం, రామచంద్రనాయక్, రాజశేఖర్, ఎస్ఆర్పి రాజశేఖర్, ఎంపీఓ పెద్దులు, ఈసీ లింగయ్య, టెక్నికల్ ఆఫీసర్లు , పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ ల అమలును బేశరత్ గా ఉపసంహరించుకోవాలి.




రాజాపేట ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి) కార్మికులకు తీవ్ర నష్టాన్ని కలిగించే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల అమలును బేశరత్ గా ఉపసంహరించుకోవాలని, లేదంటే కార్మికుల ప్రతిఘటనను చవిచూడాల్సి వస్తుందని ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు, రాజా పేట శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రేగు శ్రీశైలం బీ జే పీ మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని బీ జే పీ కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను రాజా పేట లో గురువారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ,ఇంటి దొంగను ఈశ్వరుడు ఎరగనట్లు నరేంద్ర మోడీ ఈనాడు దేశ ప్రధానిగా ఉంటూ,దేశ ప్రజలకు,కార్మికులకు, రైతాంగానికి ద్రోహం చేస్తున్నాడని ఆరోపించారు. రైతు పండించిన పంటల నుండి మళ్ళీ పంటకు కావల్సిన విత్తనాలను ఎంచుకునే, వినియోగించుకునే హక్కును మోడీ బీ జే పీ కాలరాస్తున్నదని, విత్తనాల సరఫరాను కార్పోరేట్ కంపెనీలకు లైసెన్సు ఇచ్చిందని,దీంతో రైతుకు అవసరం లేని, అక్కరకురాని నకిలీ విత్తనాలను ఆ కంపేనీలే సరఫరా చేస్తాయని,వాడిచ్చిన విత్తనం నే వాడాలి,వాడిచ్చిన రేటూనే తీసుకోవాలి,ఇక రైతుకు స్వేచ్ఛ ఉండదని,గిట్టుబాటు ధరలు అసలే ఉండవని,విద్యుత్ సవరణ బిల్లు ను కూడా విత్తన బిల్లు లాగానే మోడీ ముందుకు తెచ్చాడని,విద్యుత్ సవరణ బిల్లు మొత్తం రాష్ట్రాల పరిధిలో నుండి ఎగిరిపోయి ,ఉత్పత్తి, సప్లయ్,రేట్లు పెంచే హక్కు,ఉచిత విద్యుత్ అనేది లేకుండా కేంద్రం తొక్కిపెడుతుందని బీ జే పీ మోడీ ప్రభుత్వం మక్కీకి మక్కి ధనస్వాములకు, కార్పోరేట్ లకు అమ్ముడుపోయిందని, మోడీ బీ జే పీ విధానాలను వ్యతిరేకిస్తూ పోరాడకుండా ప్రజలకు,రైతులకు, కార్మికులకు బ్రతుకు,భవిష్యత్ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గ నరసింహులు, ఎర్ర గోకుల రంజిత్, మేకల ఉపేందర్, కొజ్జిగా వీరయ్య, బైకని బిక్షపతి, దయ్యాల సిద్ధులు, జూకంటి చంద్రయ్య, దయ్యాల రవి, కాలే నరసింహులు, బండి సిద్ధులు, బండి స్వామి, గవ్వల బాలయ్య, కనకయ్య, పుప్పాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి యువకుడు మృతి

## హింసలే కారణమని తండ్రి ఆరోపణ

**కొండమల్లేపల్లి,గురువారం 12, (ప్రజాజ్యోతి):**

నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలోని పన్నీ తండాకు చెందిన రమావత్ రాజేష్ (26) అనే యువకుడు గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది.వివరాల్లోకి వెళ్తే పన్నీ తండాకు చెందిన రమావత్ రాజేష్ వ్యవసాయం చేస్తూ కుటుంబంతో నివసిస్తున్నాడు. ఫిబ్రవరి 10, 2026న ఉదయం సుమారు 10 గంటల సమయంలో కేస్య తండాకు చెందిన రమావత్ తిరుపతి (తండ్రి లక్‌పతి) రాజేష్‌ను మాట్లాడాల్సిన పని ఉంది అంటూ తన వద్దకు పిలిపించుకున్నట్లు సమాచారం. అక్కడ అతనికి మద్యం తాగించి పాత కక్షలు మనసులో పెట్టుకుని శారీరకంగా, మానసికంగా



ఇబ్బందులకు గురిచేసినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఆ హింసలను తట్టుకోలేక అదే రోజు సాయంత్రం 5.10 గంటల సమయంలో రాజేష్ గడ్డి మందు తాగి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే వారు అతనిని హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం 4.30 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతుని తండ్రి రమావత్ రాంకోటి తన కుమారుడి మరణానికి రమావత్ తిరుపతే కారణమని పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాంకోటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర్ రమేష్ తెలిపారు .

# నల్ల చట్టాలను రద్దు చేయాలి తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు:. సిపిఐ



రాజాపేట ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)రాజపేట మండలం సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ధర్నా చేసి గురువారం తహసిల్దార్ కి వినతి పత్రం అందచేశారు. సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మాట్లాడుతూ నాలుగు లేబర్ కార్మికులకు వ్యతిరేకంగా రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆశా వర్కర్లను అంగన్వాడి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ పథకంలో 2 00 పని దినాలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి ఇంజ హేమలత, మూల పోచయ్య, దయ్యాల సిద్ధులు, దస్తగిరి, నంద మల్లేశం, జంగ అంజయ్య తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ విధానాలతో కార్మికవర్గం నడ్డి విరిగింది రాస్తారోకో.

**రాజాపేట ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)**

బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను దేశంలో అమలు చేస్తూ కార్మికుల ప్రజల నడ్డి విరుస్తుందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం రాజపేట పట్టణ కేంద్రంలో దేశవ్యాప్త సమ్మె సందర్భంగా ర్యాలీ నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను నీరుగార్చి బడా కార్పోరేట్ శక్తులకు మేలు చేకూర్చే విధంగా నాలుగు కోడలుగా విభజన చేసి కార్మికులను వారి హక్కులను కాలరాయాలను చూస్తుందని, రైతుల పుట్టగొట్టే విత్తన చట్టాన్ని, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, విద్యుత్ సవరణ బిల్లును తీసుకువచ్చి అనేక విధాలుగా ప్రజలను ఇబ్బంది పెట్టే విధానాలను మోడీ ప్రభుత్వం తీసుకు వస్తుందని మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదంగా మారాయని అన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ భవిష్యత్తులో కార్మిక వర్గం ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు పోరాటాల్లోకి రావాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు అంగన్వాడి నాయకులు రాపాక భాగ్యలక్ష్మి, శోభారాణి, భూలక్ష్మి, పద్మ, మాధవి, భారతి, చంద్రకళ, రజిత, కిష్టమ్మ, స్వప్న, రవి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# నేస్తం సొసైటీ కార్యాలయంలో పౌష్టికాహార పంపిణి

## సాయికృష్ణారెడ్డి హరిప్రియ కూతురు రియా పుట్టినరోజు సందర్భంగా

**నల్గొండ ఫిబ్రవరి12 (ప్రజా జ్యోతి)**



నల్గొండ జిల్లా కేంద్రంలోని నేస్తం సొసైటీ కార్యాలయంలో హెచ్ ఐ వి బాధిత చిన్నారులకు కత్రం సాయికృష్ణారెడ్డి ,హరిప్రియ (అమెరికా)కూతురు రియా" జన్మదినశీ సందర్భంగా వారి సహకారంతో పౌష్టికాహార పంపిణి చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిశీటేశీడేట్ గుర్రం. నర్సింహా రావు నేత, జిల్లా రెడ్ క్రాస్ యూత్ కో ఆర్డినేటర్ మరియు ట్రెజరర్ డాక్టర్,మర్రెడ్డి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిల్లలు అందరు మనోధైర్యాని కోల్పోకుండా మంచి పౌష్టికహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా జీవిస్తూ ఉన్నతమైన విద్యానభ్యశించి భవిష్యత్ లో గొప్ప ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. అలాగే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హెచ్ ఐ వి భాదితులకు నేస్తం సొసైటీ అందిస్తున్న వివిధ సేవలను కొనియాడారు. భవిష్యత్ లో నిర్వహించే కార్యక్రమానికి మా వంతు సహాయాసహకారాలు అందిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో డి సి పి ఒ జిల్లా చైల్డ్ ప్రోటక్షన్ ఆఫీసర్ విద్య , హాస్పిటల్ ఆర్ ఏం ఒ డాక్టర్, కిరణ్, నేస్తం సొసైటీ అధ్యక్షులు వెంకన్న, కార్యదర్శి చామంతి, ఏ ఆర్ టీ సిబ్బంది ఎమ్ డి, జలీల్, మధు, విజయ్,డి ఎస్ ఆర్ సి ,కౌన్సిలర్, సామాజికవేత్త చింత లింగస్వామి మరియు చిన్నారులు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.



# అవసరమైన రైతులే యూరియా బుక్ చేసుకోండి .ఏవో శ్రీనివాస్



**మఠంపల్లి ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి)**

మఠంపల్లి మండలంలో వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో శ్రీనివాస్ అధ్యక్షతన ఫెర్టిలైజర్ డీలర్ల సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఏఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ప్రారంభం అయిన నుండి ఇప్పటి వరకు మండలానికి 300 మెట్రిక్ టన్నుల యూరియా పాక్స్ కేంద్రాలకు అలాగే డీలర్ల వద్దకు పంపించి రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. ఈ సీజన్ లో పంట నమోదుకు మించి యూరియాను పంపిణీ చేశామని కొందరు రైతులు యాప్ ప్రారంభం కాకముందే రైతు కార్డుల ద్వారా పాక్స్ కేంద్రాలు,డీలర్ల వద్ద 60 శాతంకు పైగా కొనుగోలు చేసి ప్రస్తుతం యాప్ లో అవసరం లేకున్నా బుకింగ్ చేస్తూ బ్లాక్ మార్కెట్ లో తోటి రైతులకు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని రైతుల నుండి ఫిర్యాదులు అందాయని చెప్పారు. ఇప్పటి నుండి పాక్స్ కేంద్రం నిర్వాహకులు మరియు డీలర్లు యూరియా కొనుగోలుకు వచ్చిన రైతులు గతంలో యూరియాను కొనుగోలు చేశారా లేదా అనే వివరాలను పరిశీలించి యూరియా పంపిణీ చేయాలని ఆదేశించామని చెప్పారు. కౌలు రైతులను ఆసరాగా చేసుకుని బ్లాక్ మార్కెట్ లో ఎవరైనా యూరియా క్రయ విక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చెట్టుకు ఉరేసుకొని వ్యక్తి మృతి

**నల్గొండ ఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)**

నల్గొండ పట్టణ పరిధిలో గల దేవరకొండ రోడ్డు నుండి అన్నారం వైపు వెళ్లే కాల్వ బాట పక్కన ఉన్నటువంటి వేప చెట్టుకు డ్రిప్పు వైరుతో ఉరి వేసుకుని ఒక వ్యక్తి చనిపోయినట్లు నల్గొండ వన్ టౌన్ పోలీసులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఒక వ్యక్తి ఈరోజు మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో రోడ్డుపై తిరుగుతూ షర్ట్ కూడా లేకుండా ఉన్నాడని అతను చూడడానికి రోడ్డుపై తిరుగుతూ బిక్షాటన చేస్తూ ఆరోగ్య పరిస్థితి సరిగా లేదు అని అందువల్లే ఆ వ్యక్తి చనిపోయినట్లుంది. అని అది చూసిన స్థానికులు ఆ సమయంలో 100కు సమాచారం తెలియజేశామని అన్నారు. వెంటనే స్పందించిన వన్ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చుట్టుపక్కల వారిని విచారించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం వన్ టౌన్ పోలీస్ లు మాట్లాడుతూ.. మృతుడి ఎడమ చేతి మీద నాగలక్ష్మి అని పచ్చబొట్టు ఉన్నది అని బాడిని మార్చురీకి పంపడం జరిగింది అని అన్నారు. ఇతను గురించి తెలిసిన వాళ్ళ నలగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు 8712670141, 8712667670 సమాచారం ఇవ్వవలసిందిగా . ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని వన్ టౌన్ పోలీసులు తెలిపారు.



# సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదుట అంగన్వాడీల నిరసన

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 12,( ప్రజాజ్యోతి ):**

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెకు మద్దతుగా ఏఐటీయూసీ,సిఐటియు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అంగన్వాడీ టీచర్స్ సిహెచ్ సుజాత, బి రాణి, ప్రమీల స్వరాజ్యం లు మాట్లాడుతూ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని,విద్యుత్తు సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని పేదలకు గ్యారెంటీ కల్పిస్తామన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి టీచర్లను, ఆయాలను ప్రభుత్వ టీచర్లు గా గుర్తించాలని, వారికి కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా 26 వేల రూపాయలు ఇవ్వాలని, పదవి విరమణ పొందిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు ఇవ్వాలని కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలు పెంచాలని అర్హులైన అంగన్వాడి టీచర్లకు,సూపర్వైజర్లకు పదోన్నతి కల్పించాలని, హెల్త్ కార్డులు పిఎఫ్ గ్రాటిట్యూటీ వర్తింపజేయాలని,సెంటర్ అద్దెలు,గ్యాస్




బిల్లులు, వేతనాలు ప్రతినెల చెల్లించాలన్నారు. బదిలీలు ప్రమోషన్ల తర్వాతనే ఖాళీగా ఉన్న టీచర్లు ఆయాల పోస్టులను భర్తీ చేయాలని సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారంగా అదనపు పనులు రద్దు చేయాలని వివిధ డిమాండ్లతో కూడినటువంటి వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, సాలె జగన్, ఎం వనిజ, కె వజ్రమ్మ, జి కవిత,జి రాధాబాయి, టీ భవాని, బి రాంబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు పూర్తి: జిల్లా కలెక్టర్

## ఓట్ల లెక్కింపు కు ఐదంచేల భద్రత: ఎస్పీ నరసింహా

## జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్నికల కౌంటింగ్

## ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ,ఎస్పీ

**సూర్యాపేట, ఫిబ్రవరి 12,(ప్రజా జ్యోతి):**

నేడు జరగనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంభందించి జిల్లా కేంద్రంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహా లు ఓట్ల లెక్కింపు గదుల ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్ ల భద్రత పరిశీలించారు. ఏర్పాట్లకు సంబంధించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. ఎక్కడ కూడా లోపలి తలెత్తకుండా సమస్యలు రాకుండా పటిష్టంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సంబంధిత అధికారుల ద్వారా జారీ చేయబడిన గుర్తింపు కార్డులో ఉన్న అభ్యర్థులను ఏజెంట్లను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించబడుతుందని కలెక్టర్ తెలిపారు. లెక్కింపు గదులలో అభ్యర్థులు ఏజెంట్లు క్రమశిక్షణ పాటించాలని అధికారుల సూచనలు పాటించాలని కోరారు. సూర్యాపేట, కోదాడ, హుజుర్నగర్, మున్సిపాలిటీ కేంద్రాలకు మూడు చొప్పున లెక్కింపు గదులు, తిరుమలగిరి నేరేడుచర్ల మున్సిపాలిటీలకు రెండు చొప్పున లెక్కింపు గదులు మొత్తం 13 లెక్కింపు ప్రజలను కేటాయించడం జరిగిందని, ఆయా గదులలో వార్డులు, బ్యాలెట్ల ఆధారంగా లెక్కింపు టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఓట్ల లెక్కింపులో సమర్థవంతంగా విధులు నిర్వహించే సిబ్బందిని కేటాయించాం అన్నారు. లెక్కింపు గదులలో పూర్తి భద్రతతో బారికేడింగ్ చేసి సీసీటీవీ నిఘా ఏర్పాటు చేశాం అన్నారు. లెక్కింపు కేంద్రాలలోకి ఎవరు కూడా సిరా సీసా, వాటర్ బాటిల్స్ మంటను ప్రేమించే వస్తువులు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదు అన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ నరసింహా మాట్లాడుతూ... లెక్కింపు కేంద్రం వద్ద ఐదు అంచెల పోలీసు భద్రతను ఏర్పాటు చేశామని కళాశాల ప్రాంగణమంతా పోలీసు భద్రతలో ఉందని తెలిపారు. లెక్కింపు గింజలు నిర్వర్తించే సిబ్బంది, లెక్కింపుకు వచ్చే అభ్యర్థులు ఏజెంట్లు అధికారులు వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వాహనాలు పునరుద్ధరించడానికి ప్రణాళిక ప్రకారం పని చేస్తామని తెలిపారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు బ్యాలెట్ బాక్స్ స్ట్రాంగ్ రూమ్ లో వద్ద హాయిగా పోలీసులతో సహారా నిర్వహిస్తున్నామని తెలిపారు. లెక్కింపు గదులు పూర్తి భద్రతలో ఉన్నాయని సీసీ కెమెరాలు అన్ని గా ఉన్నదని అన్నారు. వారి వెంట ఆర్డిఓ వేణుమాధవ్, డ
డీఎస్పీ ప్రసన్నకుమార్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎమ్మార్వో కృష్ణయ్య, ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## సమస్యల వలయంగా హుజూర్‌నగర్

# ఈఎస్ఐ ఆస్పత్రి

**చెత్త తో నిండిన మరుగుదొడ్లు**

**శిధిలావస్థలో ఉన్న నేమ్ బోర్డు**

**ఎక్స్పైరిక్ దగ్గర అవుతున్న ఔషధాలు**

**కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న రోగులు**

**అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటదంగా దవఖాన పరిసరాలు**




హుజూర్ నగర్ ఫిబ్రవరి12 ( ప్రజా జ్యోతి)

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన ఈఎస్ఐ (ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ) ఆసుపత్రి ప్రస్తుతం సమస్యల వలయంలో కొట్టు మిట్టాడుతుంది. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో ఉన్న కార్మిక డిస్పెన్సరీ మౌలిక వసతుల లేమితో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన శుభ్రత లేకపోవడం, అవసరమైన సౌకర్యాలు అందుబాటులో లేకపోవడం,ఎక్స్పురీకి దగ్గరవుతున్న ఔషధాలతో రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా సిమెంట్ ఇండస్ట్రీస్, రైస్ ఇండస్ట్రీస్, వివిధ తరహా ఇండస్ట్రీస్ హుజూర్ నగర్ లో అధికంగా ఉండడంతో కార్మిక, కర్షకులకు ఉచిత వైద్యం అందించడం కొరకు నియోజకవర్గాన్ని కేంద్రంగా చేసుకొని గత ప్రభుత్వం ఈఎస్ఐ హాస్పిటల్ ప్రారంభించింది. నేడు కార్మికులకు మెరుగైన వైద్యం అందించాల్సిన ఈఎస్ఐ హాస్పిటల్ నేడు సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. హాస్పిటల్లో సరైన వసతులు లేక రోగులు మెరుగైన వైద్యం కొరకు ప్రైవేట్ హాస్పిటల్ వైపు మొగ్గుచూపాల్సిన పరిస్థితి నెలకొంది. ఆసుపత్రికి వచ్చిన రోగులు మూత్రమల విసర్జన కొరకు ఎలాంటి వసతులు లేకపోవడం ప్రస్తుతం ఉన్న మరుగుదొడ్లు చెత్తతో నిండి డంపింగ్ యార్డ్ లా మారాయని రోగులు వాపోతున్నారు.



## శిధిలావస్థలో నేమ్ బోర్డు

ఆస్పత్రి వ్యవసాయ మార్కెట్లో ఉండడంతో గుర్తించడానికి ఎలాంటి నేమ్ బోర్డులు లేకపోవడంతో ఆసుపత్రి రావడానికి రోగులు ఇబ్బందులకు పడుతున్నారని కొంతమంది దాతలు నేమ్ బోర్డు అందించిన ఆసుపత్రి నేమ్‌బోర్డు శిధిలావస్థలో ఉండటం గమనార్హం. ఇది ఆసుపత్రి నిర్వహణపై ఉన్న నిర్లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోంది. అంతేకాకుండా, తాగునీరు, కూర్చోవడానికి సరైన ఏర్పాట్లు, పరిశుభ్రమైన పరిసరాలు వంటి కనీస సౌకర్యాలు లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆసుపత్రి పరిసరాలు అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆసుపత్రిలో శుభ్రత, సౌకర్యాల మెరుగుదలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ఎక్స్‌పైరీకి దగ్గరవుతున్న ఔషధాలు

ఆసుపత్రిలో మరొక ఆందోళనకర అంశం వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రి ఫార్మసీలో ఎక్స్‌పైరీ తేదీకి దగ్గరవుతున్న ఔషధాలు నిల్వలో ఉన్నట్లు సమాచారం. సమయానికి వినియోగించకపోతే ఈ మందులు వృథా కావడమే కాకుండా, అనుకోకుండా గడువు ముగిసిన ఔషధాలు రోగులకు అందించే ప్రమాదం కూడా ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇది రోగుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఔషధాల నిల్వపై పర్యవేక్షణ లోపం, సరైన స్టాక్ మేనేజ్‌మెంట్ లేకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది. వెంటనే సంబంధిత అధికారులు దృష్టి సారించి ఔషధాల గడువు తేదీలను సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.



## డాక్టర్ శివ శంకర్ వివరణ

విషయంపై వైద్య అధికారి వివరణ కోరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోగులకు మందులు సరఫరా చేస్తున్నామని రోగులకు కావలసిన అన్ని ఔషధాలను అందుబాటులోకి తీసుకువచ్చి సరఫరా చేస్తామని అన్నారు. రోగులపై సిబ్బంది ఎవరైనా క్రమశిక్షణ రాహిత్యంగా వ్యవహరిస్తే పై అధికారులకు దృష్టికి తీసుకువెళ్లి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.